600) ధన్యాసి

ప॥ ఊరకే నీశరణని వుండుటే నాపనిగాక। యీరీతి నావుపాయము లేడ కెక్కీనయ్యా॥

చ॥ ముందే అంతర్యామివై మొగి నాలో నుండగాను। చెంది నిన్ను లేనివానిజేసుక నామనసులో।

*****************************************************************************************************



*****************************************************************************************************

గొంది నీయాకారముగా కొంత నే భావించుకొంటా। ఇందు గల్పిత ధ్యానము లెట్టు చేసేనయ్యా॥

చ॥ కన్నులు జూచినందెల్ల కమ్మి నీవై యుండగాను। అన్నిటా బ్రత్యక్షమందు అభావన చేసుకొని।
విన్నవై తెలియలేక వేరే యెందో వెదకుచు। పన్నినప్రయాసాల బడనేటికయ్యా॥

చ॥ శ్రీవేంకటాద్రిమీద శ్రీపతివై కొలువుండి। ఆవటించి తలపులో నచ్చొత్తి నట్టుండగాను।
దేవు డెట్టివాడంటా తెగనిచదువులందు। పోవలుగా నింకనేమి సోదించేనయ్యా॥